మహానాడులో అభివాదం



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 30 మే 2025 — 8 పేజీలు

ఇక ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్

వార్త మెయిన్‌లో..

- వేలకోట్ల ప్రజా సంపద లూటీ
- దోచినదాంతో ప్యాలెస్‌ల నుంచి ఎస్టేట్లకు ఎదిగారు
- ఆదరించిన జనం రుణం తీర్చుకుంటాం
- అన్నమయ్య ప్రాజెక్ట్ తిరిగి నిర్మిస్తాం
- జూన్ 12లోపు కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం
- కడపకు నీళ్లు అందించేందుకు గాలేరు-నగరికి రూ.1,000కోట్లు
- మహానాడు తీర్మానించిన ఆరు శాసనాలు తెలుగు జాతి అభివృద్ధికి మార్గాలు
- శభాష్ కడప.. మహానాడు సూపర్ హిట్
- మహానాడు బహిరంగ సభలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు

శభాష్ వాసు!

- అభినందించిన చంద్రబాబు
- వాసు భావోద్వేగం
- మహానాడు సూపర్ సక్సెస్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: జిల్లాలో నిర్వహించిన మూడు రోజుల మహానాడు గ్రాండ్ సక్సెస్ గా ముగిసింది. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి రాత్రనకా, పగలనకా కష్టపడి అందరిని సమన్వయం చేసుకుంటూ మహానాడును గొప్పగా నిర్వహించారు. వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతులను కల్పించారు. మహానాడు సక్సెస్ కావడంతో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. దీంతో శ్రీనివాసరెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కడపలో మహానాడు నిర్వహించి మమ్మల్ని గౌరవించిన పార్టీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నా జీవితాంతం కృతజ్ఞతలని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బహిరంగ సభ వేదికపై, నా మనసులో కలిగిన భావోద్వేగం మాటల్లో చెప్పలేనిదని, ఆ క్షణం కన్నీళ్లుగా బయటపడిందని తెలిపారు. ఇది నా వ్యక్తిగత గౌరవం కాదు – ఇది కడప ప్రజల విశ్వాసానికి, మా జిల్లాపై పార్టీకి ఉన్న గౌరవానికి చిహ్నమని చెప్పారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా బాధ్యత అన్నారు. ఇప్పుడే కాదు ప్రతి రోజూ కడప కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి కూడా ఉన్నారు.

కిటకిటలాడిన కడప రహదారులు

- రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన లక్షలాది పసుపు సైనికులు

5లో

పేదల పక్షపాతి వైయస్ రాజారెడ్డి

రాజారెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల పట్టణంలోని డిగ్రీ కళాశాల సమీపంలో వైయస్ రాజారెడ్డి శత జయంతి పురస్కరించుకుని పార్క్ లో ఉన్న వైయస్ రాజారెడ్డి విగ్రహానికి గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల పచ్చపతిని పులివెందుల ప్రాంతంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్నదే వైఎస్ రాజారెడ్డి ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సంకల్పంతో పులివెందులలో వైయస్ రాజారెడ్డి డిగ్రీ కళాశాల, పాలిటెక్నికల్ కళాశాలను, సింహాద్రిపురంలొ వైయస్సార్ జూనియర్ కళాశాలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ రాజారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారంటే అది రాజారెడ్డి చలివే అన్నారు. పులివెందుల ప్రాంత అభివృద్ధి కోసం రాజారెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. పేద ప్రజల కోసం రాజారెడ్డి ఆసుపత్రులను నిర్మించాలన్నారు. ఇలా ఎన్నో మంచి పనులు పులివెందుల ప్రాంతానికి అందించిన ఆయనను పులివెందుల ప్రాంత ప్రజలు పెద్దాయనని గౌరవంగా ఆయన లేకపోయినా ఇప్పటికీ పిలుస్తూ ఉంటారని ఆయన అన్నారు. అలాంటి గొప్ప మహానీయుడు వైయస్ రాజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నప్ప, చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, రవి, రాయుడు, కనక, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడు సభకు పెద్ద ఎత్తున తరిలిన జనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: 1వ డివిజన్ పాత కడప కృష్ణారెడ్డి, చైతన్య, ఎద్దుల శంకర్,పాత కడప టిడిపి నాయకులు మూడవరోజు మహానాడు సభకు పెద్ద ఎత్తున బస్సులతో ఆటోలో జన సమీకరణ బయలుదేరడం జరిగిందని అనంతరం నాయకులు మాట్లాడుతూ కడప జిల్లాలో కూటమి ప్రభుత్వం మహానాడును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ను ఒప్పించి కడపలో ఇంత బ్రహ్మాండంగా మహానాడు సభను శ్రీనివాస్ రెడ్డి, మాధవి రెడ్డిల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయడంతో వారికి మేమంతా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాత కడప తెలుగుదేశం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహానాడుకు భారీగా తరలి వెళ్లిన తెదేపా శ్రేణులు

విశాలాంధ్ర-సుండుపల్లి: మండల వ్యాప్తంగా 14గ్రామ పంచాయతీలలోని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహానాడుకు తరలి వెళ్లేందుకు మహానాడు రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కళ్లే రెడ్డప్ప చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులను వంద బస్సులు,150 కి పైన కార్ లలో కడపలో జరిగే మూడవరోజు మహానాడు భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కళ్ళే రెడ్డెప్ప ,మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. శివరాం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రమౌళి,యువత అధ్యక్షుడు ఎం. సురేష్ నాయుడు, అధికార ప్రతినిధి కిరణ్,యల్ వి రమణ, బిల్లాల రమణ,మస్తాన్,దిలీప్ కుమార్ రాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చమర్తి ఆధ్వర్యంలో భారీగా కదలిన పసుపుదళం

- నియోజవర్గ వ్యాప్తంగా 1200 వాహనాలతో భారీ జన సమీకరణ
- రాజంపేట నియోజకవర్గం నుండి ప్రతి మండలంలో కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు
- చమర్తి జగన్ మోహన్ రాజు వెంట కదిలిన వేలాదిమంది నాయకులు కార్యకర్తలు

విశాలాంధ్ర-సుండుపల్లె: కడపలో జరుగుతున్న మహానాడు పండుగ మూడవరోజు జరిగే భారీ బహిరంగ సభకు రాజంపేట నియోజకవర్గం నుండి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో కనీ విని ఎరుగని రీతిలో తెలుగు తమ్ముళ్లు బహిరంగ సభకు బయలుదేరారు. దాదాపు నియోజకవర్గ వ్యాప్తంగా 1400 వాహనాలు బస్సులు, కార్లు, ఆటోలు, మరియు ఇతర సొంత వాహనాలలో నాయకులు, కార్యకర్తలు చమర్తి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు పయనమయ్యారు. రాజంపేట నియోజకవర్గ పరిధిలోని రాజంపేట పట్టణం, రాజంపేట రూరల్, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం సుండుపల్లి, వీరబల్లి, మండలాల నుండి కడప తిరుపతి జాతీయ రహదారిలో జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో పసుపుదళం భారీగా కదిలింది. అలాగే సుండుపల్లి, వీరబల్లి మండలాల నుండి రాయచోటి మీదుగా బహిరంగ సభకు తెలుగు తమ్ముళ్లు బయలుదేరారు. రాజంపేట క్రీడా మైదానం నుండి జెండా ఊపి వాహనాలను రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జండా ఊపి ముందుకు కదిలించారు. అలాగే మాధవరం ఉప్పరపల్లి వద్ద తిరుపతి వైపు రోడ్డు మార్గాన మహానాడుకు విచ్చేసిన తెలుగు తమ్ముళ్లకు మరియు రాజంపేట నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లకు 70,000 మందికి భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు చివరి రోజు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు వేలాదిగా నాయకులు కార్యకర్తలు తరలి వచ్చారని, మన పండుగను మనం విజయవంతం చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో మహానాడు తో పాటు భవిష్యత్తులో జరిగే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు, కృషి చేస్తామని, అంచనాలకు మించి బహిరంగ సభకు హాజరవుతున్న తెలుగు తమ్ముళ్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

వైభవంగా కొత్తకోడూరు గంగమ్మ జాతర

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తకోడూరు గంగమ్మ జాతర గురువారం వైభవంగా జరిగింది. వేకువజామున గంగమ్మను పూలపల్లకిలో ఊరేగిస్తూ ఆలయానికి తీసుకొచ్చి ప్రతిష్టించారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మొక్కు బడులు తీర్చుకున్నారు. జాతరలో వేషధారణలు కనువిందు చేశాయి. తప్పెట్లు, డ్రమ్స్ స్థానిక ప్రజలను, భక్తులను ఆకట్టుకుంటున్నాయి. గంగమ్మ జాతర నిర్వహణ కమిటి వారి ఆహ్వానం మేరకు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. జాతర కమిటీ వారు బత్యాల చంగల్ రాయులు కు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించి తీర్ధ ప్రసాదాలను అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు. బత్యాల చంగల్ రాయులు,మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్, కానగల సుబ్బరాయుడు, అంకిపల్లె భువనేశ్వర్, మారెళ్ళ రామకృష్ణ తదితరులు కీర్తిశేషులు చెన్నంశెట్టి కుమార్ ఇండ్లకు వెళ్లి వారి అధిత్యాన్ని స్వీకరించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆంధ్రజ్యోతి ఎబిఎన్ ఆర్వి రమణ తదితరులు పాల్గొన్నారు.

కడప మేయర్ తొలగింపుపై హైకోర్టు స్టే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప మేయర్ తొలగింపుపై హైకోర్టు స్టే ఇచ్చిందని, సింగిల్ జడ్జ్ తీర్పును హైకోర్టు ధర్మాసనం నిలుపుదల చేసిందని డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, వైసిపి కార్పొరేటర్‌లు కె. బాబు, రామలక్ష్మారెడ్డి, లక్ష్మయ్య, వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, బసవరాజు, సుబ్బరాయుడు, సిహెచ్ వినోద్ కుమార్, పసుపులేటి సాయి దత్త, రామచంద్రయ్య, లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కడప అప్సర సర్కిల్లో మేయర్ సురేష్ బాబుతో తో కలిసి మిఠాయిలు తినిపించుకున్నారు. న్యాయ వ్యవస్థ పై పూర్తి నమ్మకం ఉందిని కడప మేయర్ సురేష్ బాబు అన్నారు.

నేను ఏ తప్పు చేయలేదు అని న్యాయమే గెలుస్తుందని చెప్పారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి చేసిన కుట్రలు బట్టబయలు అయ్యాయని, ఆమె చేసిన కుయుక్తులు ఫలించలేదన్నారు.

న్యాయస్థానం సరైన తీర్పు ఇవ్వడం సంతోషకరం అన్నారు.

వంగిమళ్ళలో ఘనంగా ప్రారంభమైన యల్లమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర-వీరబల్లి: వీరబల్లి మండలం వంగిమళ్ళ పెద్దూరులో కొలువై భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న శ్రీ యల్లమ్మ తల్లి జాతర గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. వంగిమళ్ళ, దిగువరాచపల్లి గ్రామాలలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాల మధ్య ఎంతో వైభవంగా ఊరేగించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ జాతర ఉత్సవాలు జూన్ 1 వరకు జరుగుతాయని జాతర నిర్వాహకులు తెలిపారు. శనివారం నిండు తిరణాల, ఆదివారం మైల తిరుణాలతో జాతర ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. కావున భక్తులు ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారికి మొక్కుబడును తీర్చుకోవాలని తెలిపారు.

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా నందలూరు మండలం టంగుటూరు పరిధిలోని చింతకాయలపల్లె గ్రామానికి చెందిన గంజికుంట యల్లయ్య భార్య గజికుంట రామదేవి (పాత పేరు) అను నేను నా యొక్క పేరును ఆధార్ కార్డు ప్రకారం గంజి కుంట రామ దేవి (కొత్త పేరు)గా మార్చుకుంటున్నాను.

రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: వైయస్ రాజారెడ్డి శతజయంతి పురస్కరించుకుని పులివెందులలోని సర్వజన ఆస్పత్రి యందు మున్సిపల్ వైస్ చైర్మన్ వైస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. కీర్తిశేషులు వైయస్ రాజారెడ్డి పులివెందుల ప్రాంత ప్రజలకు దగ్గర వాడని పేద ప్రజలు తన వద్దకు వస్తే దగ్గరుండి న్యాయం చేసి పంపించేవాడని వైయస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజారెడ్డి ఆశయాలకు అనుగుణంగా మేమందరం కృషి చేస్తామని పేద ప్రజల గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా నిలిచి ఉంటాడని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప వైఎస్ఆర్‌సిపి నాయకులు పద్మనాభ రెడ్డి, దేరంగుల చంద్రమౌళి, సంపత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

దళితుల భూములకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గంలో దళితుల భూములకు రక్షణ కల్పించండి లేని పక్షంలో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాలు చేపడతామని తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్‌కు మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమరాల రాజశేఖర్,ఎంఆర్ పిఎస్ రాష్ట్ర నాయకులు వెంబడి రాధాకృష్ణ తదితరులు వినతిపత్రం సమర్పించారు. తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 2085 సర్వే నెంబర్‌లో 1984లో మైసూరువారిపల్లి అరుంధతివాడకు చెందిన మినుకు యానాదమ్మ భర్త జయరామయ్య కు అప్పటి ప్రభుత్వం అర్హులుగా గుర్తించి పట్టా ఇచ్చిందని పేర్కొన్నారు. ఆనాటి ఈనాటి వరకు ఆ భూమిలో కంప చెట్లను, తొలగించుకుంటూ శుద్ధం చేసుకుంటూ వచ్చారు.తరువాత మామిడి చెట్లు నాటి కష్టపడి సాగు చేసుకుంటూ వస్తున్నారని తహశీల్దార్‌కు వివరించారు. జనసేనపార్టీకి చెందిన నాయకులు అభూమిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో జెసిబి సహాయంతో జనసేనపార్టీ నాయకులు మామిడి చెట్లను తొలగించి అక్కడే పెట్రోల్ పోసి తగల బెట్టారని తహశీల్దార్ దృష్టికి తీసుకుపోయారు. దళిత సంఘాల నాయకులు రాజశేఖర్, రాధాకృష్ణ తదితరులు క్షేత్రస్థాయికి వెళ్లి భూమి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుడికి జరిగిన అన్యాయం గురించి పోలీసుల దృష్టికి తీసుకుపోయినా పోలీసులు విచారించకుండా దళితులనే మందలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో దళితుల భూములకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద దళితుడి భూమిలో మామిడి చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని దళితుడికి న్యాయం చేయాలని రెవిన్యూ అధికారుల దృష్టికి, పోలీసుల దృష్టికి తీసుకుపోయామన్నారు. మాకు న్యాయం జరగక పోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.

ఆశ్రమవాసులకు అన్నదానం

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలోని ఆశ్రమంలో గురువారం ఆశ్రమవాసులకు అన్నదానం చేపట్టారు. మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డి శతజయంతిని పురస్కరించుకుని, వైఎస్ఆర్‌సీపీ పార్టీ ఆధ్వర్యంలో మానవతా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వైసిపి మండల కన్వీనర్ బాబురెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆశ్రమ వాసులకు పండ్లు, బ్రెడ్లు, అన్నదానం చేశారు. వారు మాట్లాడుతూ వైఎస్ రాజారెడ్డి ప్రజా సంక్షేమం కోసం జీవించిన మహానాయకుడన్నారు. ఆయన సేవా భావానికి నివాళిగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఓబులరెడ్డి నరసింహారెడ్డి నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: మండలంలోని నారేపల్లి గ్రామానికి చెందిన ఓబులరెడ్డి నరసింహారెడ్డి(86) మరణించడంతో ఆయన కుమారులు ఓబులరెడ్డి, నరసింహారెడ్డి, కుమార్తెలు లక్ష్మీ నరసమ్మ, భాగ్యలక్ష్మమ్మ, కోడళ్ళు నాగలక్ష్మమ్మ, గంగాదేవి, అల్లుడు నాగభూషణరెడ్డిలు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజులకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుంచి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసుతో సంబంధం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానంపై అవగాహన కలిగి 7093204537 లేదా 9966509364లకు సమాచారం అందించి మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలుదానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు వచ్చి అంధ రహిత సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-వేంపల్లి: కడప మహానాడుకు వేంపల్లి నుంచి ఆ పార్టీ సీనియర్ నేత డాక్టర్ డివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మహానాడు ముగింపు సందర్భంగా వేంపల్లి నుంచి మరింత మంది వెళ్లారు. డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కడపలో నిర్వహించిన మహానాడు ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఎంతో ఉత్సాహం నింపిందన్నారు. లక్షలాది మంది తరలి రావడంతో కడప నగరమంతా పసుపుమయమైందన్నారు. ఎటు చూసినా జనాలు కన్పించారని, ఇసుక వేస్తే రాలనంత మంది వచ్చారన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అమలు చేయనున్న ఆరు శాసనాలు రాష్ట్ర వ్యాప్తంగా దిగ్విజయమవుతాయని తెలిపారు. ఈ మహానాడుతో పులివెందుల నియోజకవర్గంలో మరింత బలపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇప్పటికే టిడిపి కేడర్ విస్తరించి ఉందన్నారు. తెలుగు తమ్ముళ్లలో జోష్ కనిపించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాబోవు ఎన్నికలలో టిడిపి విజయదుందుభి మోగిస్తుందని సుబ్బారెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు.

భారీ జనసమీకరణలో రూపానందరెడ్డి మార్క్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మూడవ రోజు కడపలో జరిగిన 43వ మహానాడు బహిరంగ సభకు రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి భారీగా జనసమీకరణ చేసి మహానాడుకు తరలించి కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముక్కా రూపానందరెడ్డి తన మార్క్ చూపించారు. రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి ఇద్దరు జెండా ఊపి మహానాడుకు వాహనాలలో తరలించారు. మహానాడు నిర్వహణ కమిటీ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయడంతో కమిటీ వారు రూపానందరెడ్డిని ప్రశంసించారు. బహిరంగ సభ విజయవంతం అవడంతో నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్సాహాన్ని నింపింది. బహిరంగ సభ విజయవంతానికి కృషి చేసినందుకు రూపానందరెడ్డిని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వేదికపై చిరునవ్వుతో పలకరించి అభినందించారు. 5మండలాలు రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో జనసమీకరణకు బాగా సహకరించారు.

ఘనంగా పుణ్యశ్లోక అహల్యాబాయి త్రి శతాబ్ది జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: పుణ్య శ్లోక అహల్య బాయ్ త్రిశతాబ్ది జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి త్రిశతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం 31 మే 2025 వారి 3వ జయంతి సందర్భంగా నిర్వహిస్తూ ఆ మహాతల్లి గొప్పతనం అందరికీ చాటి చెబుతూ ఆమె జీవితం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఉద్దేశంతో ఎంతో ఘనంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటి సాయి సుధా కళ్యాణ మండపం నందు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షతన హాల్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కేంద్ర సమాచార ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రివర్యులు మురుగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యశ్లోకి రాణి అహల్యాబాయ్ హోల్కర్ చిన్నతనం నుంచి చూపించినటువంటి ధీరోధాత్త యుద్ధ నైపుణ్యత కాశీ నుండి కన్యాకుమారి వరకు దేవాలయాల పునర్నిర్మాణం కోసం ఆమె చేసినటువంటి కృషి , దేశం యొక్క ఆర్థిక ఉన్నతి కొరకు పలుచోట్ల గాట్ల నిర్మాణం చేపట్టి ఎగుమతులు దిగుమతులను ప్రోత్సహించారని, అప్పటి కాలంలో ఆమె చేపట్టినటువంటి పలు కార్యక్రమాలకి ప్రస్తుతం మోదీ చేపడుతున్నటువంటి అనేక కార్యక్రమాలకి సారుపేట చాలా దగ్గరగా ఉందని పలు అంశాలపై విపులంగా వివరించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ రాజ్యంలో సుస్థిర పరిపాలన కోసం అహల్యాబాయ్ హోల్కర్ చూపించినటువంటి పరిపాలన దక్షత యుద్ధనీతి పలుచోట్ల ఘాట్లు నిర్మాణం ద్వారా వ్యాపార లావాదేవీలు పెంచడం మహిళల స్వావలంబన కోసమై ఆమె చేసిన కృషి చేనేత కార్మికుల కోసం వారు నేసినటువంటి చీరలు ఆమె స్వయంగా ధరించి ప్రచారం చేయడం ద్వారా వాళ్ళ అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడ్డారు. ప్రస్తుతం మనం పిల్చుకున్నటువంటి మహేశ్వరం చీరలు ఆ కాలంలో ఆమె మహిళల ద్వారా చేయించినటువంటివి అని చెప్పడం ఎంతో గర్వకారణం సతీసహగమనం అమల్లో ఉన్న సమయంలో అందరిని ఎదురొడ్డి బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ఆమె ఎంతగానో కృషి చేశారు శ్రీశైలంలో గంగా నూతిని ఏర్పాటు చేయడం వంటి మరెన్నో పుణ్య కార్యక్రమాలు ఆమె చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఉపాధ్యక్షులు జకియా ఖానం బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ జిల్లా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ మహిళా మోర్చా ఉపాధ్యక్షులు బాలజ్యోతి రాయచోటి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్ రాయచోటి సీనియర్ నాయకులు రేవన శివప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ కుమార్ రాజు బిజెపి స్టేట్ మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిండిబోయిన కృష్ణ యాదవ్, మరొక జిల్లా ప్రధాన కార్యదర్శికఠర ఆకుల కృష్ణమూర్తి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ జగదీష్ స్వామి, నాయకులు బండి ఆనంద్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు



విశాలాంధ్ర-లింగాల: టిడిపి ఆధ్వర్యంలో కడపలో జరుగుతున్న మహానాడుకు లింగాల గ్రామం నుంచి పార్టీ సీనియర్ నాయకత్వం ఆధ్వర్యంలో లింగాల టిడిపి నాయకులు సూర్యప్రకాశ్ రెడ్డి, తిరుపాల్ రెడ్డిలతో పాటు పార్టీ కార్యకర్తలు గురువారం తరలి వెళ్లారు. పార్టీ పాలసీలు, అభివృద్ధి లక్ష్యాలు, రాష్ట్ర పునర్నిర్మాణంపై చర్చించేందుకు నిర్వహిస్తున్న ఈ మహానాడు కార్యక్రమం టీడీపీ అభిమానులకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజల ఆసక్తిని కూడా రేకెత్తించింది.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పులివెందుల: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగా గురువు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ప్రధాని. నరేంద్ర మోడీ పిలుపు మేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశానుసారం గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు వార్డు సచివాలయ సిబ్బంది,,పురపాలక సిబ్బందికి యోగా గురించి తెలియ చేస్తూ యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిబ్బంది చేత యోగా ఆసనాలు వేయించారు. ఆయన మాట్లాడుతూ వ్యాయామం, ఆధ్యాత్మికం, ధ్యానంతో ఆటు యోగా కూడా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవసరమన్నారు యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.

మహానాడుకు తరలిన నాయకులు



విశాలాంధ్ర-వాల్మీకిపురం: కడపలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం మూడవ రోజు బహిరంగ సభకు వాల్మీకిపురం నుండి భారీగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు తరలివెళ్లారు. మండలం నుండి మొత్తం 200 పైగా వాహనాలు, 10బస్సులలో మహానాడుకు వెళ్లారు. దారి పొడవునా ఎటు చూసినా పసుపు జెండా వాహనాలే కనిపించాయి. ఈ కార్యక్రమాలలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, నూతన మార్కెట్ చైర్మన్ చంద్రమౌళి నాయకులు, కృష్ణారెడ్డి, పులి సత్యారెడ్డి, పీవీ నారాయణ, కోసూరి రమేష్, పీలేరు మైనారిటీ అధ్యక్షులు సైద్భాషా రాజగోపాల్, ఆదినారాయణ, డిష్ బ్రదర్స్ మురళి, పునుగుపల్లి రామానుజన్‌రెడ్డి ఓబులంపల్లి ఆనందరెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

విద్యార్థులకు పద్య పఠనం, జిరాఫీ చెస్ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్లో గురువారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె చదువుల బాబు న్యాయనిర్ణేతగా విద్యార్థులకు పద్యపఠనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 29మంది విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా జిరాఫీ చెస్ పోటీలో న్యాయ నిర్ణేతలుగా నాగార్జున, అరవింద్‌లు వ్యవహరించారు. విజేతలకు సమ్మర్ క్యాంప్ ముగింపు రోజున ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేస్తామని గ్రంథాలర రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, సిబ్బంది రెహ్మాన్ ఖాన్, శారద విద్యార్థులు పాల్గొన్నారు.

మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-రామసముద్రం: తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు గురువారం తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు కడప జిల్లా సీకే దిన్ని లో తెలుగుదేశం పార్టీ మూడు రోజుల నుండి మహానాడు నిర్వహిస్తోంది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వెళ్లాయి మండలానికి 62 బస్సులను కేటాయించారు మదనపల్లినియోజకవర్గానికి 272 బస్సులు తెలుగుదేశం పార్టీ శ్రేణులను మహానాడుకు తరలించాయి రామసముద్రం మండలం నుండి మాజీ సర్పంచ్ తిప్పన్న మాజీ జెడ్పిటిసి లు ముని వెంకటస్వామి శివశంకర్ కృష్ణంరాజు యాదవ్ రాజేష్ చాంద్ భాషా టేకుపల్లి రామ్మూర్తి వికాస్ వెంకటేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు వెళ్లారు

నేడు మండల సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నేడు ఉదయం 11:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎర్రబల్లి రెడ్డెమ్మ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనము నందు సమావేశం జరుగుతుందన్నారు. కావున మండల అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గపు సభ్యులు, ఎంపిటిసిలు, కో-ఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, మండలస్థాయి అధికారులు తమ శాఖకు సంబంధించిన పూర్తి వివరాలతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

తరిగొండ నుంచి మహానాడుకు

విశాలాంధ్ర-మదనపల్లె: కడపలో43వ మహానాడు కార్యక్రమం నికి తరిగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నౌషాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన మైనార్టీ వర్గాల కోసం స్థాపించిన తెలుగుదేశం ఏక పార్టీ అని స్వర్గీయ నందమూరి తారకరామారావు అప్పట్లో పేద ప్రజల కోసం సృష్టించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అలాంటి పార్టీకి సారథ్యం వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో చంద్రబాబు, అలీ, యహసాన్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వారపుసంతలో అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీలకు బీవైఎస్ వినతి

విశాలాంధ్ర-మదనపల్లె: పట్టణంలోని మున్సిపాలిటీ స్థలంలో నిర్వహించే వారపు సంతలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఏర్పాటు చేసిన గోడౌన్లు, షెడ్లపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన (బీవైఎస్) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీలకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బివైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ స్థలంలో నిర్వహిస్తున్న వారపు సంతలో ప్రభుత్వ నియమ, నిబంధనలకు తిలోదకాలిచ్చిన దళారులు, వ్యాపారస్తులు మునిసిపల్ యాక్ట్ కు విరుద్ధంగా పెద్దపెద్ద షెడ్లు, గోడౌన్లను నిర్మిస్తున్నారన్నారు. అంతేకాకుండా వాటికి అక్రమంగా విద్యుత్ మీటర్ కనెక్షన్లు కూడా తీసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారన్నారు. మరికొందరైతే ఏకంగా ఆ షెడ్లను బాడుగలకు ఇచ్చి సొమ్ము చేసుకుంటూ మునిసిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సంత స్థలంలో అక్రమంగా నిర్మించిన షెడ్లు, గోడౌన్లపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు శ్రీనివాసులు, హరికృష్ణ, జిలాని, శ్రీనివాసులు, శశి కుమార్, వినయ్, నితీష్, బ్రహ్మ, నిజాం బాషా, బాలకృష్ణ, శశి, గౌతమ్, రాజేష్, దేవేష్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1 నుండి పాత విధానంలోనే రేషన్ పంపిణీ

- ఇక రేషన్ మొబైల్ వాహనాలు బంద్
- వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్
- మండలంలో 16 రేషన్ షాపులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని 14 సచివాలయాల పరిధిలో మండలంలో రేషన్ కార్డుదారులు 16 రేషన్ షాపులు ఉండగా 11505 రేషన్ కార్డులు జనాలు 33795 మందికి జూన్ 1 నుండి పాత పద్ధతిలోనే రేషన్ షాపుల వద్దకు ప్రజలు వెళ్లి రేషన్ తెచ్చుకునే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే జూన్ 1 నుండి షాపుల వద్ద వెళ్లి ప్రజా పంపిణీ ద్వారా డీలర్ చేతుల మీదుగా రైసును తెచ్చుకోవాలని ప్రభుత్వం కేటాయించింది. ఉదయం 8 గంటల నుండి 12 వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 8 వరకు పంపిణీ ఉంటుంది. వృద్ధాప్యంలో ఉన్న వారికి వికలాంగులకు డీలర్లద్వారా ఇంటి దగ్గరకే వారి రేషన్ పంపించడం జరుగుతుందని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాలలో జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారని జిల్లా జాయింట్ కలెక్టర్ మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం రేషన్, కార్డులు మొబైల్ వాహనం ద్వారా రేషన్ ఇంటి దగ్గరకే ఇవ్వడంతో కూటమి ప్రభుత్వం వాహనాలను తొలగించి పాత విధానంలో రేషన్ షాపుల వద్దకు ప్రజలు వెళ్లి రేషన్ ను పొందే విధంగా ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాలలో పంచాయతీ వారిగా వారి రేషన్ షాపుల వద్దకు వెళ్లి డీలర్ చేతుల మీదుగా పంపిణీ జరుగుతుంది. కాగా ఒకటో రేషన్ షాప్ కార్డులు 2347, 2 షాప్ కు కార్డు లు 853, 3 షాప్ కు కార్డులు 587, 4 షాపుకు కార్డు లు 406, 5 షాపుకు కార్డులు 946, 6 షాపుకు కార్డులు 664, 7 షాపుకు కార్డు662, 8 షాపుకు కార్డులు 487, 9 షాపుకు కార్డులు 489, 10 షాప్‌కు కార్డులు 611, 11 షాపుకు కార్డులు 930, 12 షాపుకు కార్డులు 509, 13 షాపుకు కార్డులు 573, 14 షాపుకు కార్డులు 270, 15 షాపుకు కార్డులు 670, 16 షాపుకు కార్డులు 501 ఉన్నాయి. మండలంలో రేషన్ షాపులు 16 రేషన్ కార్డులు మొత్తం 11505 ఉండగా ప్రజలు మొత్తం 33795 మంది ఉన్నట్లు సమాచారం. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి వద్దకే వికలాంగులకు రేషన్ డీలర్ షాపులు ద్వారా ఇంటికే అందిస్తారు.

వైసీపీ కార్యకర్తలకు అండ, భరోసా

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రాచమల్లు అంటే ఒక అండ అని, అలాగే జగన్‌కు రాచమల్లు అంటే నమ్మకం అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కడప గడ్డలో మహానాడు సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి బ్యానర్లు కట్టడం సరైంది కాదు అని పేర్కొనడంతో టీడీపీ నాయకుడు ప్రవీణ్‌రెడ్డి ఉద్వేగ భరితంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఏమి చేయలేదని అధికారం కోల్పోయాక ఏమి చేస్తారని, నేనే వచ్చి టీడీపీ జెండాను రాచమల్లు గేటుకు కట్టుతానని పేర్కొనడం చూస్తుంటే ప్రవీణ్‌కు రాజకీయ పరిజ్ఞానం ఏమి లేదని అన్నారు. ఎన్టీ రామారావు హయాంలో తెలుగుదేశం పార్టీకి మంచి గౌరవం ఉండేదన్నారు. చంద్రబాబు హయాంలో అన్ని అబద్ధాలు చెబుతూ టీడీపీ భంగపాటుకు గురి అవుతున్నదని అన్నారు. నమ్మిక వారికి జగన్‌మోహన్ రెడ్డి పదవులు ఇచ్చారన్నారు. చంద్రబాబు నమ్మించి మోసం చేయడం వన్నెతో పెట్టిన విద్య అని, అందుకు ప్రవీణ్‌కుమార్ రెడ్డి నిదర్శనం అన్నారు. టీడీపీకి దిక్కులేని స్థితిలో ఇన్‌చార్జ్‌గా ఉన్న ప్రవీణ్‌కుమార్ రెడ్డికి టికెట్టు ఇవ్వలేదన్నారు. నా ఇంటి గేటుకు తెదేపా జెండా కట్టే ధైర్యం రాష్ట్రంలో ఎవరికి లేదన్నారు. వైసీపీ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. తెదేపా హయాంలో అభివృద్ధి శూన్యం అని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్ రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, రాగులశాంతి, రాజుపాళెం మండల కన్వీనర్ బాణా కొండారెడ్డి, బీరం రాఘవేంద్రా రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

జూన్ 2న ఇళ్ల స్థలాలకై సీపీఐ ధర్నా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీ లల్లో భాగంగా ప్రకటించిన ఇంటి స్థలాలను అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జూన్ 2వ తేదీన స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు అన్నారు. గురువారం స్థానిక పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో మహాధర్నా కార్యక్రమం గోడ పత్రాలను విడుదల చేసిన అనంతరం పి.సుబ్బరాయుడు మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా సూపర్ సిక్స్ పథకాలలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు కాలేదని అన్నారు. ఎన్నికల్లో అర్హులైన పేదలందరికి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు అర్హులైన గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి రెండు ఎకరాలు సాగు భూమి ఇస్తామని నమ్మబలికిన చంద్రబాబు నాయుడు గడిచిన ఏడాది కాలంలో ఇంటి స్థలాల ఏర్పాటు విషయంలో ఒక్క అడుగు కూడ ముందుకు వేయలేదన్నారు. ప్రొద్దుటూరులో పేరుకే నోటిపై మండలమని, ఇక్కడి ప్రభుత్వ బంజర భూములన్నీ ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారి పంచన చేరి భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారని రెవెన్యూ యంత్రాంగం రిపోర్ట్ తయారు చేయడానికి తప్ప ఏ ఒక్కరిపై చర్య తీసుకోలేదని అన్నారు. అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జూన్ 2న తహసీల్దార్ కార్యాలయం ఎదుట అర్హులైన పేదలందరితో మహా ధర్నా నిర్వహించి భూ పోరాటానికి సిద్ధపడతామని తెలిపారు. ఈ గోడ పత్రాల విడుదల కార్యక్రమంలో సీపీఐ ఏరియా సమితి సభ్యులు గోపాలం రామకృష్ణ, దేవరశెట్టి నరసింహ, చంద్రశేఖర్, మీరావల్లి, నాయబ్ రసూల్, ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు అనిమేల దస్తగిరి, కసెట్టి సురేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం

కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా

విశాలాంధ్ర-మదనపల్లె: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యమని, టిడిపి గొప్పలు చెప్పుకోవడానికే మహానాడు పరిమితమైందని కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహానాడు వేదికగా ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలను చెప్పుకోలేని పరిస్థితిలో నాయకత్వం ఉందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీని విమర్శించడానికే కడపలో మహానాడు ను నాయకులు వేదికను చేసుకొన్నారని,దీని వలన రాష్ట్ర ప్రజానీకానికి ఒరిగిన ప్రయోజనం శూన్యమన్నారు. ఆర్టీసి బస్సులు అన్ని మహానాడు కు మళ్లించడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు సొంత జిల్లాలో మహానాడు ఏర్పాటు చేసి, ఆయన ఆశయాలకు ఊపిరి పోసి ఉంటే ప్రజలు హర్షించేవారన్నారు. అధికార పార్టీ ప్రతిపక్షంపైన నిప్పులు చెరుగుతూ ఎవరిని వదిలి పెట్టబోమని హెచ్చరించడం,ప్రతిపక్షం అందరి పేర్లు బుక్కుల్లో రాసుకొండి వడ్డీతో సహ చెల్లిస్తామని పేర్కొనడం చూస్తుంటే ప్రజల అభివృద్ధి, సంక్షేమం గాలికి వదిలేశారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏడాది కాలంలో ఎంత వరకు అమలు చేశామ, మిగిలిన వాటిని ఎప్పటికి అమల్లోకి తీసుకొస్తామో స్పష్టత లేదన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ మవుతున్న రైతుకు పెట్టుబడి సాయంపైన, త్వరలో మొదలవుతున్న విద్యా సంవత్సరంలో అమ్మకు వందనం ఎంత మొత్తం ఇస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరెంటు బిల్లులు పెంచబోమని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు వసూలు చేస్తున్న అదనపు ఛార్జీల బాదుడుపైన స్పందించాలని కోరారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ హామీలు అమలుతో పాటు సీమలో సస్యశ్యామలం చేయడానికి సాగునీటి ప్రాజెక్టులు పురోగతిపైన ప్రభుత్వ వైఖరి వెల్లడించాలన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి గురించి ఏమి చేయబోతున్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సోమా బాలయ్య ఆధ్వర్యంలో మహానాడుకు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడపలో జరిగే మహానాడుకు మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య ఆధ్వర్యంలో దాదాపు 200మంది మహానాడుకు తరలివెళ్లారు. స్థానిక గీతాశ్రమం వద్ద నుండి దాదాపు 3 బస్సులు, 4 కార్లలో మహానాడుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య మాట్లాడుతూ కడపలో జరిగే మహానాడుకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి ఆదేశాల మేరకు దాదాపు 200మంది మహానాడు సభకు వెళ్తున్నట్లు తెలిపారు.

మాజీ కౌన్సిలర్ అంజి ఆధ్వర్యంలో మహానాడుకు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో సూపర్ బజార్ రోడ్డు రుషి అపార్ట్‌మెంట్ వద్ద నుండి 3 బస్సుల్లో మాజీ కౌన్సిలర్ గంజికుంట ఆంజనేయులు ఆధ్వర్యంలో దాదాపు 150 మంది మహానాడుకు తరవెళ్లినట్లు మాజీ కౌన్సిలర్ అంజి పేర్కొన్నారు.

మహానాడుకు చల్లా సైన్యం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాను సారం తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, పేద ప్రజల బంధువు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడుకు చల్లా రాజగోపాల్ యాదవ్ సైన్యం కదిలింది. దాదాపు 6 బస్సులు, మూడు వాహనాల్లో భారీ సంఖ్యలో మహానాడుకు తరలివెళ్లారు.



కిటకిటలాడిన కడప రహదారులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడపలో గత మూడు రోజులుగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాలకు పెద్ద ఎత్తున పసుపుదండు కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు. మూడవ రోజు గురువారం బహిరంగ సభ ప్రాంగణం పసుపుమయంగా మారింది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన కార్యకర్తలతో బహిరంగ సభ ప్రాంతం కిటకిటలాడింది. కర్నూలు జిల్లా నుంచి వచ్చిన వాహనాలతో కడప ఇర్కాన్ సర్కిల్ నుంచి ప్రాంగణం వరకు వాహనాలు నిలబడిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాయచోటి, రాజంపేట నుంచి వచ్చిన వాహనాలతో అటు సీకేదిన్నె మండలం మూలవంక వరకు ఇటు రిమ్స్ వరకు వాహనాలు బారులు తీరాయి. ప్రాంగణ సమీపానికి రాలేని ప్రజలు, కార్యకర్తలు రెండు మూడు కిలోమీటర్ల పైన నడుచుకుంటూ ప్రాంగణానికి చేరుకున్నారు. మహానాడు బహిరంగ సభ సమావేశానికి కేటాయించిన సమయానికే మధ్యాహ్నం 2గంటలకే నాయకులు, కార్యకర్తలు సభా ప్రాంగణానికి చేరుకున్నారు. 3గంటల తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగసభ స్థలికి చేరుకున్నారు. ఈలోపు ఇన్‌చార్జి మంత్రి సవిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, బీటెక్ రవి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డిలు ప్రసంగించారు. అనంతరం నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అంతిమంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు ప్రసంగించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తెలుగు దండు తిరుగు ప్రయాణం కావడానికి అనుకున్న సమయానికే సమావేశం ముగించారు. సమావేశం అనంతరం చంద్రబాబు నాయుడు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకొని ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తూ వచ్చిన వాహనాలను క్రమబద్ధీకరించారు. కడప సభా వేదికతో పాటు కడప నగరంలో కూడా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు, టీడీపీ వాలంటీర్లు సమిష్టి కృషితో సభను విజయవంతంగా ముగించారు.

డ్వాక్రా మహిళలను రాజకీయ పార్టీల మీటింగ్స్‌కి తరలించడం సరికాదు: సిపిఐ

విశాలాంధ్ర -మదనపల్లె: డ్వాక్రా మహిళలను రాజకీయ పార్టీల సమావేశాలకు బలవంతంగా తరలించడం సరైనది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు అన్నారు.డ్వాక్రా సంఘాలు మహిళల ఆర్థిక అభివృద్ధిని పెంచుకోవడానికి ఏర్పాటు చేశారని స్వయం ప్రతిపత్తి కలిగినవని సంఘాలని, వీటిపైన రాజకీయం జోక్యం సరైనది కాదని అన్నారు. గ్రామీణ పట్టణ డ్వాక్రా మహిళలను రాజకీయ పార్టీల సమావేశాలకు బలవంతంగా తీసుకెళ్లడం, సమావేశాలకు రాకపోతే మీకు లోన్లు ఇవ్వం,డ్వాక్రా గ్రూపుల గ్రేడింగ్ ను తగ్గిస్తామని బెదిరించడం సరైన పద్ధతి కాదన్నారు.అవినీతి అరాచకాలు బయట పడకుండా ఉండటం కోసం సంఘమిత్రాలు రాజకీయ పార్టీలకు తొత్తులుగా పనిచేస్తూ, పాలకవర్గాల సమావేశాలకు అమాయక ప్రజలను బలవంతంగా తీసుకెళ్తున్నారని అన్నారు. మహిళలు తన కూలీలను సైతం పోగొట్టుకొని సమావేశాలకు హాజరు కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి దీనిపైన చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి మురళి, రెడ్డి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి: సిపిఐ

విశాలాంధ్ర -బి కొత్తకోట: సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జూన్ రెండవ తేదీ స్థానిక తాసిల్దార్ కార్యాలయం దగ్గర చేస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని స్థానిక సిపిఐ నియోజవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి గురువారం పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలని కోరారు. అలాగే స్థానిక పిటిఎం రోడ్డులో ధర్నా కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు అదేవిధంగా గత ప్రభుత్వంలో పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంటు, పట్టణాలలో ఒక సెంటు ఇంటి స్థలం ఇచ్చి మోసం చేశారన్నారు. ఇంటి నిర్మాణానికి 1,80,000 రూపాయలు ఎటూ చాలకుండ చాలా చోట్ల ఇంటి పనులు చేయకుండా నిలిపేసారని, పట్టణాలకు సుధీర ప్రాంతంలో గుట్టలు, కొండల్లో ఒక సెంటు స్థలంలో చాలా చోట్ల ఇల్లు నిర్మించుకోలేక బాడుగ ఇండ్లలో ఉండలేక సతమతమయ్యారని తెలిపారు. చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొదటి దశ ఉద్యమంలో భాగంగా సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పేదలను సమీకరించి సచివాలయాలు, మండల కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లలో పెద్ద ఎత్తున ఇంటి స్థలాల కొరకు అర్జీలు సమర్పించామన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా పేదల పట్ల శ్రద్ధ చూపక కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. సోమవారం జరిగే ఇళ్ల స్థలాల ధర్నాలో పేదలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అష్రఫ్అలీ, తంబయ్యశెట్టి, గంగులప్ప, నారాయణస్వామి, దుమ్ము బాబు, కిట్టన్న, హబీబ్, షఫీ, బావజాన్, వెంకటరమణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్‌కు అండ :జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యుద్ఘాతానికి గురైన టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డిని అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత స్పష్టంచేశారు. నగరంలోని ఓ ప్రైవేటు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిరణ్ కుమార్ ను కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును కిరణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుమారుడు విద్యుత్ షాక్ కు గురికావడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి తల్లిని మంత్రి సవిత ఓదార్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. మూడ్రోజుల కిందట తన ఇంటిపై టీడీపీ జెండా కడుతుండగా, కిరణ్ కుమార్ విద్యుద్ఘాతానికి గురయ్యాడని మంత్రి తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. తక్షణమే వెళ్లి కార్యకర్తను పరామర్శించాలని లోకేశ్ ఆదేశించినట్లు మంత్రి సవిత తెలిపారు. విద్యుద్ఘాతం వల్ల కిరణ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ప్రస్తుతం కిరణ్ కుమార్ కు మెరుగైన వైద్యమందిస్తున్నామన్నారు. ఇంకా అవసరమైతే మరింత వైద్య సేవల కోసం వేరే ఆసుపత్రికి తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్ కుటుంబానికి పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు అలన్ ఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కాగార్‌ను తక్షణం ఆపాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- ఆపరేషన్ కాగార్ కార్పొరేట్ ప్రయోజనాల కోసమే
- ఉగ్రవాదంతో చర్చలు మావోయిస్టులపై కాల్పుల?
- కార్పొరేట్ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తారా?
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు

విశాలాంధ్ర -మదనపల్లె: కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులుతో బేషరతుగా చర్చలు జరపాలని,ఆదివాసీ హననం చేసే"ఆపరేషన్ కగార్" ను వెంటనే ఆపాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ మావోయిస్టులు శాంతి చర్చలు జరపాలని కేంద్రం ముందు పెడుతున్న కేంద్రం చర్చలు జరపకున్న నిరాకరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపకపోవడానికి ప్రధాన కారణం చత్తీస్గడ్ అడవుల్లో 46 రకాల ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని,ఈ అడవులు ఇప్పటికే ఆదాని కంపెనీకి ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆదివాసీల నుండి ఆధానీ కంపెనీకు రక్షణ కల్పించడానికే ఆపరేషన్ కాగర్ కొనసాగిస్తున్నారని, ఇందులో భాగంగానే మణిపూర్ మారణకాండ జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు ఒక్కొక్కటే పూర్తిగా కార్పొరేట్ల పరం చేశారని,ఇక మానవ సమాజంలో ఏ ఒక్క ప్రభుత్వ రంగసంస్థ కూడా లేదని,ఇప్పుడు అటవీ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదపైన కన్నేసి కార్పొరేట్లకు అటవీ భూములు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ కొనసాగిస్తున్నారన్నారు. శత్రు దేశాలతో చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకున్నప్పుడు, మావోయిస్టులతో శాంతి చర్చలు నిరాకరించడం సరైనది కాదని, ఇప్పటికైనా కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి పరిష్కార మార్గాలను అన్వేషించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి సంఘీభావం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీవీ శివకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, సూరి, దేవ, తిరుమల, ముభారక్, మస్తాన్, చలపతి నాయుడు, వాసు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మాతంగ పీఠ నిర్మాణంతో మాదిగల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రంగా అన్నమయ్య జిల్లా :కేంద్ర మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : శ్రీ మాతంగ మహా పీఠం నిర్మాణంతో దక్షిణ భారత రాష్ట్రాల మాదిగలకు అన్నమయ్య జిల్లాలో లక్కిరెడ్డి పల్లె కేంద్రంగా మారుతుందని కేంద్ర సమాచార ప్రసార శాఖ, పార్లమెంటు వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ అన్నారు. జగద్గురు ఆది శంకరాచార్య శారదా లక్ష్మీ నృసింహ పీఠాధిపతులు స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి సంకల్పం మేరకు అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లెలోని దేవర చెరువు సమీపాన మాతంగ మహా పీఠ శిలా శాసన ప్రతిష్ట శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మురుగన్ మాట్లాడారు. తొలిసారిగా మాతంగ మహా పీఠం నిర్మాణం ప్రారంభం ముదావహమన్నారు. ఇతిహాసాలు అన్ని కులాలను సమానంగా చూశాయని శ్రీ మురుగన్ తెలియచేశారు. మాతంగ స్వామి సన్యాస దీక్ష, మఠ నిర్మాణానికి భూమి పూజకు ఆశీర్వాదం తెలిపిన శ్రీశ్రీశ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.రాజకీయ విశ్వాసాలకు అతీతంగా జరిగిన కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర ఆహార, ప్రజా సరఫరాల మంత్రి కె హెచ్ మునియప్ప మాట్లాడుతూ, మఠాలు ప్రజలకు సంస్కారం నేర్పిస్తాయని చెప్పారు. సరైన విద్యా బోధన సన్మార్గానికి మూలమని చెబుతూ ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసి, వేదాలు ఉపనిషత్తులు నేర్చుకునేవారికి, నేర్పించే పండితులకు మఠంలో ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కర్ణాటక హరిహరపుర దివ్యక్షేత్ర పీఠాధిపతి స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి ఆశీర్వచనం ఇస్తూ, విశ్వ శాంతి, సామరస్యానికి భారత సంస్కృతి మూలమని చెప్పారు. ఇతర సంస్కృతులకు భిన్నంగా, భారత దేశం ఏ మార్గాన వెళ్ళినా సత్యాన్ని అనుభవించవచ్చని చెప్పారు. ఇటీవల చోటు చేసుకుంటున్న ఆర్థిక అసమానతలు, అపనమ్మకం, శోషణ ప్రవృత్తిలను భారత సంస్కృతి నుంచి పారద్రోలాలని పిలుపునిచ్చారు. మాతంగ మఠం అందరిదిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి దామోదర రాజ నరసింహ, గన్నవరం భువనేశ్వర పీఠ పీఠాధిపతి కమలానంద భారతి మహాస్వామి, బ్రహ్మంగారి మఠం అచలానంద ఆశ్రమం విరజానంద స్వామి, మాతంగ మహా పీఠాధిపతులు మాతంగానందగిరి మహాస్వామి కూడా పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లెలోని దేవర చెరువు సమీపాన మాతంగ పర్వత సానువుల్లో అగస్త్య మహర్షి నడిచినట్టు, సీతారామలక్ష్మణులు తిరిగినట్టు ప్రజలు విశ్వసిస్తారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాతినిధ్యంతో 108 కుండముల రాజ మాతంగ దేవి హోమ మహోత్సవం కూడా నిర్వహించారు. సనాతన ధర్మంలో అన్ని కులాలకు సమ ప్రాతినిధ్యం ఉందని చెబుతూ జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలూ పాల్గొన్నారు.

అక్షర అకాడమి సైనిక్, నవోదయ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రాయచోటి పట్టణం కొత్తపేట జగదాంబ సెంటర్ సాయిరాం వీధిలో అక్షర అకాడమి సైనిక్, నవోదయ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ యాజమాన్యం గౌనిపల్లి శ్రీనివాసులు ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిన సందర్భంగా యాజమాన్యం వారు ఘనస్వాగతంతొ ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉన్నతమైన అవకాశలు రాయచోటి పిల్లలకు దక్కాలని అక్షర అకాడమి సైనిక్, నవోదయ కోచింగ్ సెంటర్ లో మంచి విద్యను అందించాలనే సంకల్పంతో స్థాపించిన స్కూల్ యాజమాన్యం గౌనిపల్లి శ్రీనివాసులుకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం పట్టుదల క్రమశిక్షణతో చదవాల్సిన అవసరముందన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని చదివితే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యం గల విద్యను అభ్యసించి తమకుతాము భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రసాద్ బాబు తెలిపారు, ఈ సందర్భంగా ప్రసాద్ బాబుని స్కూల్ యాజమాన్యం శ్రీనివాసులు శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజ నేయులు, పెరికల రెడ్డన్న, బడిశెట్టి రవి,బండకింద మనోహర్, సహదేవ, వాకావాసు, ఎర్రశివ, శ్రీను, శివ, పురం రెడ్డయ్య,తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు స్వయంగా భోజనం వడ్డించిన తప్పెట్ల

మధుతో కరచాలనం చేసేందుకు ఉత్సాహం చూపిన శ్రేణులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో గురువారం కడప మహానాడు బహిరంగసభకు తరలివెళ్లే కార్యకర్తలకు ఏర్పాటు చేసిన భోజన వసతి కార్యక్రమంలో కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్‌రెడ్డి స్వయంగా భోజనాలు వడ్డిస్తూ కనిపించారు. ఆ సమయంలో భోజనం చేస్తున్న వారిని వంట కాల రుచులపై మధు అడిగిన సమయంలో శ్రేణుల నుండి సంతృప్తికరమైన సమాధానం రావడంతో మధు సంతోషం వ్యక్తం చేశారు. అన్నీ తానై గత నాలుగు రోజులుగా కార్యక్రమ పనులను మధు స్వయంగా పర్యవేక్షించి విజయవంతం చేశారు. మధుసూదన్ రెడ్డి స్వయంగా ఇక్కడే మకాం వేసి పెద్ద సంఖ్యలో శ్రేణులను బహిరంగ సభకు తరలించడంలో కృతకృత్యులయ్యారు. మధుకు ఇక్కడి నాయకులు, కార్యకర్తలు తమవంతు సహకారం అందించారు.

దోపిడీకి పాల్పడి ఇంటిని కూల్చిన - దౌర్జన్యకారులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి

- నిందితులకు అండగా నిలిచిన రిమ్స్ సీఐ, ఎస్సైలపై కఠిన చర్యలు చేపట్టాలి
- నిరాశ్రయురాలు పిచ్చమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి..
- రాష్ట్ర హోం మంత్రి అనితకు వినతిపత్రం సమర్పించిన సిపిఐ, ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-కడప రూరల్: కడప శివానందపురం ఎస్సీ కాలనీలో వృద్ధురాలు పిచ్చమ్మపై దాడి చేసి ఇంటిని జేసీబీతో కూల్చిన వారిపై నాన్ బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, రిమ్స్ సీఐ సీతారామి రెడ్డి,ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ లను సస్పెండ్ చేయాలని జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. గురువారం కడప గెస్ట్ హౌస్‌లో ఇంటి కూల్చివేత బాధితురాలు పిచ్చమ్మ, వారి కూతురు పోలియో వికలాంగురాలు వెంకటసుబ్బమ్మలతో రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత మాట్లాడారు. ఇంట్లో సర్వస్వం దోపిడికి గురైన వైనం, ఇంటి కూల్చివేత, పోలీసుల వైఖరిపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తున్న వృద్ధురాలు పిచ్చమ్మను చేతులు పట్టుకొని ఓదార్చి, తప్పకుండా న్యాయం చేస్తామని ధైర్యంగా ఉండమని హెూం శాఖ మంత్రి అనిత భరోసా ఇచ్చారు. అనంతరం సిపిఐ, ఆర్పీపి ప్రజా సంఘాల నాయకుల వద్ద వినతి పత్రం స్వీకరించారు.కడప నగరం, శివానందపురంలో డోర్ నెంబర్ 86/113 గల ఇంట్లో 1976 నుంచి స్థిర నివాసంతో జీవనం కొనసాగిస్తున్న భూమన పిచ్చమ్మ తన మనువరాలి పెళ్లి కోసం బాలగురువయ్య దగ్గర 4 లక్షల డబ్బులు అప్పుగా తీసుకున్నారన్నారు. 2019 డిసెంబర్‌లో ఇచ్చిన ఈ అప్పులోకి అసలు,వడ్డీ మొత్తం 20 లక్షల రూపాయలు చెల్లించాలని పదే పదే బెదిరిస్తూ, ఓ నకిలీ ఇంటి విక్రయ డాక్యుమెంట్ క్రియేట్ చేసి ఇల్లును అమ్మినారని బాలగురువయ్య, కుటుంబ సభ్యులు మొత్తం రిమ్స్ సీఐ సీతారామి రెడ్డి, ఎస్ఐ సుభాస్ చంద్ర బోస్ లతో కుమ్మక్కయ్యారన్నారు. ఈ నెల 18వ తేదీన వృద్ధురాలు పిచ్చమ్మ,పోలీయో వికలాంగురాలు కూతురు వెంకటసుబ్బమ్మ పై దాడి చేసి ఇంట్లోని సామాన్లు, పెట్టిలో ఉన్న 3 బంగారు ఉంగరాలు, 16 వేల డబ్బులు, డాక్యుమెంట్స్ తో సహా వస్తువులన్నింటిని టాటా లగేజ్ ఆటోలో వేసుకొని మా ఇంటికి వాళ్ళ బీగం వేసుకొని బాలగురువయ్యతో పాటు మరో 10 మంది లూటీ/దోపిడీ చేశారు. తమకు న్యాయం చేయాలని పిచ్చమ్మ 19న తేదిన సోమవారం జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీ సమర్పించి కొడుకు కూతురుతో సహా వృద్ధురాలు పిచ్చమ్మ రిమ్స్ పోలీస్ స్టేషన్కు వెళ్తే మీ డాక్యుమెంట్స్ తీసుకురండి.. వాళ్ళ దగ్గర అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయి. ఆ స్థలం వారిదే మీరు అక్కడ నుంచి, ఆ ఇంటిని, ఆ స్థలంను వదిలేసి వెళ్లిపోండి అంటూ వడ్డీ వ్యాపారస్తులకు అండగా సీఐ, ఎస్ఐలు బెదిరించి పంపారు. 21వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో మరో మారు పిచ్చమ్మ, ఆమె కూతురు పోలియో వికలాంగురాలు వెంకటసుబ్బమ్మ పై దాడి చేసి బెదిరించి రాళ్లపై పడేసి జేసీబీతో వారి కళ్ళముందే ఇంటిని కూల్చివేశారన్నారు. పిచ్చమ్మకు న్యాయం చేయాలని అఖిలపక్షం నేతృత్వంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టామని, కడప తాహసిల్దార్ విచారించి ఆ స్థలం పిచ్చమ్మదే అని నిర్ధారించారన్నారు. 25 న రాత్రి పోలీస్ స్టేషన్లో ఎఫ్ ఐ ఆర్ నెం.113/2025లో కేవలం బెయిలబుల్ సెక్షన్లు మాత్రమే నమోదు చేసి మరో మారు నిందితులకు అండగా రిమ్స్ సీఐ,ఎస్ఐలు అండగా నిలబడటం దుర్మార్గకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ, ఆర్ సి పి నేత ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, మద్దిలేటి, మల్లికార్జున, భాగ్యలక్ష్మి ప్రజా సంఘాల నేతలు సిఆర్పి ప్రసాద్, ఆంజనేయులు, సి హెచ్ ఆర్ డి శివారెడ్డి, ఆర్ సి పి లక్ష్మీదేవి, తస్లీమా, విజయ్ కుమార్, సిపిఐ యేసు రత్నం, నారాయణ, పిచ్చమ్మ వారి కుటుంబ సభ్యులు వెంకట సుబ్బమ్మ, వెంకటసుబ్బయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిలో అహల్యభాయి హోల్కర్‌జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : పవిత్రమూర్తి అహల్యభాయి హెూల్కర్ 300వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, రాయచోటిలోని శ్రీ సాయి శుభ కళ్యాణ మండపములో నిర్వహించబడుతున్న కార్యక్రమానికి విచ్చేసిన పార్లమెంటరీ వ్యవహారాలు మరియు సమాచార ప్రసార శాఖ కేంద్ర సహాయ మంత్రి యల్. మురగన్‌కి రాయచోటి గెస్ట్ హౌస్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఘనస్వాగతం పలికారు. మంత్రి వెంట పొంగునూరునియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చల్లాబాబు ఉన్నారు. ఈ ఉత్సవాల్లోప్రజాప్రతినిధులు, సంఘ ప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనగా, మహనీయుల సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీ సౌమ్యనాథ స్వామి సన్నిధిలో కన్నా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర - నందలూరు : ఉమ్మడి కడప జిల్లాలో ప్రసిద్ధిగాంచిన, చారిత్రాత్మక నందలూరు సౌమ్యనాథ స్వామిని మాజీ మంత్రి, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గురువారం దర్శించుకున్నారు. తోట కేదారినాథ్ బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, కూటమి నాయకులు చక్రాల సాయినాథ్, కొట్టే శ్రీహరి, మస్తాన్ రాయల్, గురువిగారి వాసు, అరుణ్ పాండే, ప్రసాద్, డాల రాజేష్ పాల్గొన్నారు.

గ్రామాల వారిగా తెదేపా నేతలు కార్యకర్తలను తరలింపు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : గత మూడు రోజుల నుండి జరుగుతున్న కడప మహానాడుకు భారీగా గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను పార్టీ అభిమా నులను టీడీపీ నాయకులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగు దేశం సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి యర్ర పురెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, యల్ల టూరి సాంబశివరెడ్డి, కానాల మల్లికార్జునరెడ్డి, పూజ శివ యాదవ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లెపల్లె సర్పంచ్ భర్త చిలమల నారాయణ యాదవ్, ముడమాల సర్పంచ్ భర్త వేమిరెడ్డి మునిరెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలు భారీగా కార్యకర్తలను తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా కడపలో జరుగుతున్న మహానాడుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు,ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాల ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు హాజరై సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపుమేరకు మైదుకూరు శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ ఆదేశాలతోబ్రహ్మంగారిమఠం మండలాల నుండి గ్రామాల వారీగా భారీగా కార్యకర్తలను తరలించారు.

గ్రేడ్-2 పురపాలికగా ఎర్రగుంట్ల..అధిక నిధులు సమకూరే అవకాశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నగర పంచాయతీని గ్రేడ్-2 పురపాలికగా అప్‌గ్రేడ్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం (మున్సిపల్ శాఖ) ఉత్తర్వులు జారీ చేసింది.ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి చొరవతో ఇది సాధ్యమైంది. ఈ కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు అధిక మొత్తంలో సమకూరే అవకాశం ఏర్పడింది. తద్వారా పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన జరుగనుంది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, పురపాలిక అప్‌గ్రేడ్‌కు కృషి చేసిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

గ్రీవెన్స్ పరిష్కారించాకే సీనియారిటీ జాబితాలు విడుదల చేయాలి

ఎస్టీయు కడప జిల్లా శాఖ ప్రాతినిధ్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉపాధ్యాయ బదిలీల నేపథ్యంలో విద్యాశాఖ విడుదల చేసిన సీనియారిటీ జాబితాలలోని తప్పిదాలను సంపూర్ణంగా పరిష్కరించాకే బదిలీ సీనియారిటీ జాబితాలను విడుదల చేయాలని ఎస్టీయు ఏపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి, కడప జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్‌ని కోరారు. గురువారం గాంధీ నగర్ మున్సిపల్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులకు పదోన్నతులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సందర్భంగా ఎస్టీయు నాయకులు కడప జిల్లా డీఈఓని, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రాజగోపాల్ రెడ్డిని డీఈఓ కార్యాలయం ఏ.డి మునీర్ ఖాన్‌ని కలిసి ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలలో అనేక అభ్యంతరాలు ఉన్నాయని వాటి పరిష్కారం కొరకు ఉపాధ్యాయులు గ్రీవెన్స్ రైజ్ చేస్తారని వాటిని సంపూర్ణంగా పరిష్కరించిన తర్వాతే ఖచ్చితమైన సీనియారిటీ జాబితాలో వెలువరించాలని వారిని కోరారు. అలాగే సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ విధానంలోనే బదిలీ ప్రక్రియ నిర్వహించాలని వెబ్ కౌన్సిలింగ్ ఒప్పుకోమని ఇప్పటికే సాఫ్ట్ వేర్‌తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాన్యువల్ కౌన్సిలింగ్ కడప జిల్లా ఉపాధ్యాయుల మనోగతమని మా అభిప్రాయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు. అలాగే 2023 బదిలీల తర్వాత మళ్లీ నిర్బంధ బదిలీకి గురవుతున్న గ్రేడ్-2 పండితులకు అర్హత ఉన్నవారికి అన్ని రకాల స్పెషల్ పాయింట్లు వర్తింపజేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త అధ్యక్షులు సురేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలగంగిరెడ్డి, జమ్మలమడుగు నాయకులు ప్రతాపరెడ్డి, అన్నమయ్య జిల్లా నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

9వ డివిజన్ బీజేవైఎం రాష్ట్ర నేత పవన్ ఆధ్వర్యంలో మహానాడు సభకు తరిలిన జనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 9వ డివిజన్ శంకరాపురం బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మూడవరోజు మహానాడు సభకు పెద్ద ఎత్తున బస్సులతో జన సమీకరణ బయలుదేరడం జరిగిందని 9వ డివిజన్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్‌కుమార్ తెలిపారు. అనంతరం ఆయన నాయకులు మాట్లాడుతూ కడప జిల్లాలో కూటమి ప్రభుత్వం మహానాడు ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ను ఒప్పించి కడపలో ఇంత బ్రహ్మాండంగా మహానాడు సభను శ్రీనివాస్ రెడ్డి, మాధవి రెడ్డి ల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయడంతో వారికి మేమంతా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్లో కూటమి నాయకులు పెరుగు శ్రీను, అమిర్ భాష, బంగారం సుబ్బయ్య, గౌరీ శంకర్, బాలయ్య, గంగాధర్, కృష్ణారెడ్డి, చలపతి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారన్నారు.

పార్టీ శ్రేణులతో 'భూపేష్' మమేకం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ మహానాడు ముగింపు రోజైన బహిరంగ సభకు తరలివెళుతున్న పార్టీ కార్యకర్తలతో ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి మమేకం అయ్యారు. స్థానిక కడప రోడ్డులోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో సుమారు 7వేల మందికి భూపేష్ భోజన వసతిని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గురువారం ఉదయం ఇక్కడికి చేరుకున్న భూపేష్ కార్యకర్తలు, నాయకులు, ముఖ్యంగా మహిళలను పేరుపేరున పలుకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు భోజనాలు త్వరగా ముగించుకొని బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. ఇక్కడి పనులను పర్యవేక్షిస్తున్న కూటమి మండల బాధ్యులు తప్పెట్ల మధుసూదన్‌రెడ్డితో భూపేష్ చర్చించారు. భోజన వసతులు ఇతరత్రా ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం భూపేష్ శ్రేణులతో కలిసి కడప బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్సీ, భూపేష్ తండ్రి దేవగుడి నారాయణరెడ్డి కూడా ఎర్రగుంట్లలోనే మకాం వేసి పార్టీ శ్రేణులను కడపకు తరలించే పనిలో నిమగ్నమై కనిపించారు. కాగా ఎర్రగుంట్లలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. వందలాది వాహనాలు ఎర్రగుంట్ల మీదుగా వెళ్లడంతో పోలీసులు శ్రమించారు. సీఐ నరేష్‌బాబు స్వయంగా సిబ్బందితో కలిసి ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు.

గండికోటను పర్యాటకంగా తీర్చిదిద్దుతాం

- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని



విశాలాంధ్ర-జమ్మలమడుగు: గండికోటను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయక మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గండికోట పర్యాటక కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డితో కలిసి మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని గండికోటకు సుమారు 78కోట్ల పర్యాటక శాఖ నుంచి నిధులను కేటాయించామన్నారు. శిథిలమైన నిర్మాణాలను, అద్భుతమైన శిల్ప కళ నైపుణ్యాన్ని పరిశీలించిన ఆయన ఈ ప్రాంతాన్ని మరో గ్రాండ్ కెన్యాన్‌గా పర్యాటక అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. కేంద్ర టూరిజం శాఖ మంత్రితో మాట్లాడి సుమారు రూ.78 కోట్ల నిధులను గండికోట అభివృద్ధి కోసం కేటాయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కూడా చొరవ చూపి పనులు త్వరగా పూర్తయ్యేలా చేస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు. సీఎం చంద్రబాబు శ్రీకృష్ణదేవ రాయలు 100అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించడం శుభ పరి ణామం వారు అన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ళ సీఎంగా ఉండి ఈ ప్రాంతానికి అసలు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పర్యాటక పరంగా కూడా కనీసం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు డాక్టర్ రాజేష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ధైర్య సాహసాలకు మారుపేరు వైఎస్ రాజారెడ్డి

- ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: దివంగత నేత వైఎస్ రాజారెడ్డి ధైర్య సాహసాలకు మారు పేరని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో గురువారం నిర్వహించిన రాజారెడ్డి శతజయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి సమాధి వద్ద షర్మిలారెడ్డి నివాళులర్పించారు. అనంతరం షర్మిలారెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజారెడ్డి చొరవతో పులివెందుల ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. విద్యారంగం పట్ల మక్కువ చూపి అందుకు అనుకూలంగా డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయించారన్నారు. అలాగే పేదల ఆరోగ్యం సంక్షేమం కోసం వైద్యశాలలను కూడా ఏర్పాటు చేయించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి రాజారెడ్డి ఒక స్ఫూర్తి అన్నారు. మాతరంతో పాటు రాబోవు తరానికి కూడా రాజారెడ్డి స్ఫూర్తి అని షర్మిలారెడ్డి వెల్లడించారు.

ఆరు శాసనాలు కాదు.. అవి మరణ శాసనాలు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: కడప మహానాడులో తీర్మానించినవి ఆరుశాసనాలు కాదని, అవి ప్రజల పాలిట మరణ శాసనాలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లిలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అది మహానాడు కా దని, మహాగోడు, మహాబోరు అన్నారు. ఆత్మస్తుతి, పరనింద తప్ప మరేమీ కన్పించలేదన్నారు. సుత్తినాడు లేక డబ్బానాడు అని పేరుపెట్టి వుంటే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. అధికార దుర్వినియోగం పరాకాష్టకు చేరిందని, టిడిపి పేదల పార్టీ కాదు, కోటీశ్వరుల పార్టీ అని తెలిసి పోయింద న్నారు. ఆరు శాసనాలు రాబోవు రోజుల్లో టీడీపీకి మరణ శాసనాలు కావడం తథ్యమని జోస్యం చెప్పారు.

మహానాడుకు తరలి వెళ్లిన 12వ డివిజన్ మణి భూషణ్ రెడ్డి

తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమానికి 12 డివిజన్ ఇంచార్జి మణి భూషణరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున వాహనాలతో పసుపు కండువాలు ధరించిన వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి కుమారుడు శ్రవణ్ రాజ్‌రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహానాడుకు సంఘీభావం తెలిపేందుకు దేశం నలుమూలల నుండి కార్యకర్తలు హాజరు కావడం గొప్ప విషయం అన్నారు. ఈ మహానాడును ఎంతో నమ్మకంతో శ్రీనివాసులు రెడ్డి, మాధవి రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మా యువ నాయకులు లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ ర్యాలీలో టిడిపి నాయకులు ఫణి భూషణ రెడ్డి, శశిభూషణ్ రెడ్డి, ఆనంద్, గంగిరెడ్డి, వీరయ్య, సుబ్బరాయుడు, నరసింహా రెడ్డి, రమణ, రమణారెడ్డి, సురేష్, మధుసూదన్ రెడ్డి మరియు డివిజన్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- విశాలాంధ్ర-కడప

మంత్రి ఆనంను కలిసిన శంకర్ బాలాజీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మంత్రి ఆనం నారాయణరెడ్డిని భూత భవిష్యత్తు వర్తకాలాన్ని భక్తులకు తెలియజేసిన మహా కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయ ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ, మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో, పూలమాలలతో సత్కరించారు. బ్రహ్మంగారి కాలజ్ఞాన చరిత్ర పుస్తకాన్ని బ్రహ్మంగారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి పెండింగ్ పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పలు సమస్యలపై అర్జీ రూపంగా అందజేశారు. సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి తెలిపినట్లు ఆయన తెలిపారు.

శభాష్ చమర్తి!

- కడప గడ్డపై మహానాడు గ్రాండ్ సక్సెస్
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం
- అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మాణం చేసి రైతులకు సాగును అందిస్తాం
- రాజంపేట పార్లమెంట్ కేంద్రం నుంచి భారీగా తరలి వెళ్లిన పసుపు శ్రేణులు

విశాలాంధ్ర-రాజంపేట: కడప గడ్డపై మూడు రోజులు పాటు జరిగిన మహానాడు కార్యక్రమం విజయవంతమై చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని టిడిపి జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్ర సృష్టికర్త, సీఎం నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు నారా లోకేష్ ఆనందం వ్యక్తం చేశారు. మహానాడు కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు ఉమ్మడి కడప జిల్లాతో పాటు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో వందలాది వాహనాలతో, భారీగా తెలుగుతమ్ముళ్లు బహిరంగ సభకు హాజరై విజయవంతం చేశారు. ఈ బహిరంగ సభ ఉద్దేశించి సీఎం చంద్రబాబు రాయలసీమ ప్రాంతానికి వరాల జల్లులు కురిపించారు. కడపను సుందరీకరణ చేయడంతో పాటు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన, కొప్పర్తిలో పరిశ్రమలు, రాయలసీమ ప్రజలకు హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరు నగరి, గండికోట రిజర్వాయర్, ముచ్చుమర్రి ప్రాజెక్టులను టిడిపి ప్రభుత్వమే ప్రారంభించి నీరు అందించామన్నారు. ప్రధానంగా కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి కోరిక మేరకు కడపకు సాగునీరు అందజేస్తామన్నారు. అంతేకాకుండా ఉమ్మడి కడప జిల్లాను అగ్రికల్చర్, ఆర్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని బహిరంగ సభలో తెలుగుతమ్ముళ్లకు హామీ ఇచ్చారు. వీటితో పాటు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవెంకటేశ్వర స్వామి తొలి గడప అయినటువంటి కడప దర్గా, ఒంటిమిట్ట, శ్రీశైలం, మహనంది ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. రానున్న నాలుగేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు శాశ్వత గృహాలను నిర్మించి వారి కలలను సాకారం చేస్తామన్నారు.

అన్నమయ్య ప్రాజెక్టు నిర్మిస్తాం..

పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట నియోజక వర్గ కేంద్రంలో ఉన్నటువంటి అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మించి రైతులకు సాగునీరు, తాగునీరు అందిస్తామని బహిరంగసభలో హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందన్నారు. అంతేకాకుండా రానున్న నాలుగేళ్లలో అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉండేవని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల పూర్తిగా మారడం జరిగిందన్నారు.

భారీగా తరలి వెళ్లిన పసుపు శ్రేణులు

మహానాడు కార్యక్రమంలో భాగంగా చివరి రోజున పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ప్రతిపల్లె నుంచి బస్సులు, ఆటోలు, సుమోలు, ప్రైవేట్ బస్సులు, ఆర్టీసీ బస్సుల్లో భారీ వాహనాలతో తెలుగు తమ్ముళ్లు బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ వాహనాల శ్రేణి కడప వరకు కొనసాగింది. మార్గమధ్యంలో వారికి భోజనం వసతులు కల్పించి క్షేమంగా తిరిగి ఇంటికి వచ్చేంతవరకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

మహానాడు గ్రాండ్ సక్సెస్.. శభాష్ చమర్తి!

రాయలసీమ ప్రాంతమైన కడప గడ్డపై మూడు రోజులు కూడా జరిగిన మహానాడు కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఉమ్మడి కడప జిల్లా టీడీపీ కీలక నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగానే అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లను మహానాడు కార్యక్రమానికి తరలించి విజయవంతం చేసినందుకు సభ వేదికపై పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు నారా లోకేష్ ప్రత్యేకంగా శభాష్ రాజు అంటూ అభినందించారు. మహానాడు పండుగను మూడు రోజులు పాటు పండుగ వాతావరణంలో నిర్వహించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ప్రోత్సహించారు.

విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు: చమర్తి

వైసిపి అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించే కడప గడ్డపై మూడు రోజులు పాటు జరిగిన మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్‌రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న 2029ఎన్నికల్లో అన్ని స్థానాలలో కైవసం చేసుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలను శిరసా వహించి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజక వర్గాల ప్రజలు చివరి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ బహిరంగ సభను విజయవంతం చేయడంతో కడప జిల్లాలో జరిగిన మహానాడు చరిత్ర సృష్టించింది అన్నారు.